ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 14.7.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత వ్యోమగామి - , ఆక్సియం-4 మిషన్ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా తో సహా మరో ముగ్గురు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 14 రోజులు గడిపి కొద్దిసేపటి క్రితం భూమికి తిరుగు ప్రయాణమయ్యారు.
2. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు.
3. భారత-చైనా సంబంధాలు క్రమంగా సానుకూల దిశలో సాగుతున్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు.
4. రానున్న రెండు రోజులు పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, జార్ఖండ్, ఒడిశాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

---------------------

**REV. EVE AXIOM-4**

భారత వ్యోమగామి - , ఆక్సియం-4 మిషన్ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా తో సహా మరో ముగ్గురు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 14 రోజులు గడిపి కొద్దిసేపటి క్రితం భూమికి తిరుగు ప్రయాణమయ్యారు. డ్రాగన్, క్రూ క్యాప్సూల్, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ISS నుండి విడిపోయిందని స్పేస్ఎక్స్ పేర్కొంది. ల్యాండింగ్ తర్వాత, గ్రూప్ కెప్టెన్ శుక్లా, ఇతర సిబ్బందితో కలిసి భూమి గురుత్వాకర్షణకు అనుగుణంగా 7 రోజుల పునరావాస శిబిరానికి వెళతారు. శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన మొదటి భారతీయుడు, 1984లో అంతరిక్షంలోకి వెళ్ళిన వింగ్ కమాండర్ రాకేష్ శర్మ తర్వాత రెండవ భారతీయ వ్యోమగామి అయ్యాడు. అంతరి7క్షంలో శుక్లా ఏడు ప్రయోగాలు నిర్వహించారు.

**NSD**

---------------------------

**PREZ-GOVERNOR**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు.

**NSD**

---------------------------

**JAISHANKAR-WANG YI MEET**

భారత-చైనా సంబంధాలు క్రమంగా సానుకూల దిశలో సాగుతున్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. ఈరోజు బీజింగ్‌లో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ మంత్రి... గత తొమ్మిది నెలల్లో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు సానుకూల దిశగా మంచి పురోగతి సాధించాయని అన్నారు. సరిహద్దులో ఘర్షణను పరిష్కరించడం అక్కడ శాంతి సామరస్యాలు – కొనసాగించడంతో ఈ పురోగతి సాధించినట్లు చెప్పారు.

ప్రపంచ ప్రధాన ఆర్థిక వ్యవస్థలుగా భారత్-చైనా సంబంధాలకు వివిధ కోణాలు ఉన్నాయని డాక్టర్ జైశంకర్ వివరించారు. ప్రజల మధ్య సత్సంబంధాల దిశగా చేపట్టిన చర్యలు పరస్పర సహకారాన్ని పెంపొందించగలవని ఆయన పునరుద్ఘాటించారు. భారత్ - చైనా మధ్య స్థిరమైన, నిర్మాణాత్మక సంబంధాలు ఈ రెండు దేశాలకే కాకుండా మొత్తం ప్రపంచానికి ప్రయోజనం చేకూరుస్తాయని కూడా మంత్రి చెప్పారు.

**NSD**

---------------------------

**AIIA-CONFERENCE**

ఆయుర్వేదం, దాని శాస్త్రీయ ఆధారాలను, విస్తృత సామర్థ్యాన్ని – యావత్ ప్రపంచం ఇప్పుడు అర్థం చేసుకుంటోందని - కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలోని ఆల్-ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద నిర్వహించిన శల్యాకాన్ 2025 కార్యక్రమంలో మాట్లాడుతూ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

**BYTE PRATHAP RAO JADHAV**

శల్యాకాన్ 2025 అనేది శల్యా తంత్రంపై మూడు రోజుల పాటు జరిగే జాతీయ సమావేశం. శస్త్రచికిత్సకు మార్గదర్శకుడు ఆచార్య సుశ్రుతుడి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

**NSD**

---------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------------

## RATION CARDS

తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, తిర్మలగిరి మండలంలో ఈ సాయంత్రం జరిగిన ప్రజా కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో జరిగిన ఈ కార్యక్రమానికి పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఇతర మంత్రులు హాజరయ్యారు. ఈ చర్యతో రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో 3.58 లక్షల కార్డులను జారీ చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామాల్లోని అన్ని రేషన్ దుకాణాలలో ప్రభుత్వం సన్న బియ్యం సరఫరాను కూడా ప్రారంభించింది. కాగా ముఖ్యమంత్రి 40 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..

తమ ప్రభుత్వం ప్రజల జీవితాలు మెరుగుపరచడానికి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

**DESK**

------------------------

**మంత్రి డాక్టర్ దనసరి అనసూయ**

పోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మిషన్ మోడ్ లో పనిచేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సేవల బలోపేతం, చిన్నారుల్లో పోషకాహార మెరుగుదల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్రస్థాయి సమావేశం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మంత్రి సీతక్క అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "తెలంగాణ పోషకాహార ప్రణాళిక" రూపొందిస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు. శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అందరూ పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితో ని నే పౌష్టిక తెలంగాణ సాధ్య పడుతుందని దేశానికే ఆదర్శంగా తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలను తీర్చి దిద్దుతామని వెల్లడించారు. అంగన్వాడీ లబ్ధిదారులకు రోజుకు 200 మిల్లీ లీటర్ల పాలు, కిశోర బాలికలకు పోషకాలతో కూడిన పల్లీ, తృణ ధాన్య పట్టీలు, వారానికి రెండు సార్లు గుడ్డు బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు.

**DESK**

------------------------

**DAY IMD-WEATHER**

రానున్న రెండు రోజులు పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, జార్ఖండ్, ఒడిశాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. IMD శాస్త్రవేత్త డాక్టర్ నరేష్ కుమార్ ఆకాశవాణితో మాట్లాడుతూ.. వాయువ్య మధ్యప్రదేశ్ తీరప్రాంతాలపై రెండు అల్పపీడన వ్యవస్థలు ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. దీని ప్రభావంతో రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో భారీ నుండి అతి భారీ వర్షాలు

కురుస్తాయని అన్నారు. రాబోయే కొన్ని రోజులు వాయువ్య భారతదేశంలో అతి భారీ వర్షాలు కురుస్తాయని కూడా డాక్టర్ నరేష్ కుమార్ తెలిపారు.

**బైట్- డాక్టర్ నరేష్ కుమార్**

**NSD**

--------------------------

**B. SAROJA DEVI**

అలనాటి ప్రముఖ బహుభాష నటి బి సరోజాదేవి ఈరోజు బెంగళూరులో మరణించారు. ఆమె వయస్సు 87 సంవత్సరాలు. సరోజా దేవి 1955లో మహాకవి కాళిదాసుతో నటిగా అరంగేట్రం చేశారు. ఆమె తన ఏడు దశాబ్దాలకు పైగా సినీ జీవితంలో కన్నడ, తమిళం, తెలుగు, హిందీ భాషలలో 200 కి పైగా చిత్రాల్లో నటించారు. అశేష ప్రేక్షకుల అభిమానాన్ని చొరగొంది. భారతీయ సినిమాకు ఆమె చేసిన విలువైన కృషికి సరోజాదేవిని పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులతో సత్కరించారు. 2008లో 60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆమెకు జీవిత సాఫల్య పురస్కారం లభించింది.

**DESK**

-----------------------

**PM-SAROJA DEVI**

ప్రముఖ నటి బి. సరోజా దేవి మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. బి. సరోజా దేవి భారతీయ సంస్కృతికి ఆదర్శప్రాయమైన చిహ్నంగా గుర్తుండిపోతారని సామాజిక మాధ్యమ పోస్ట్ లో మోదీ పేర్కొన్నారు. ఆమె వైవిధ్యభరితమైన ప్రదర్శనలు తరతరాలుగా చెరగని ముద్ర వేశాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**NSD**

--------------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం.. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

------------------------

**MN EP-I 14.07.2025**

**PREZ- GOVERNOR APPOINTMENT**

President Droupadi Murmu today appointed new Governors in Haryana and Goa and new Lieutenant Governor in Ladakh. Former Civil Aviation Minister Pusapati Ashok Gajapathi Raju has been appointed as Governor of Goa while Prof. Ashim Kumar Ghosh will be the Governor of Haryana. Kavinder Gupta has been appointed as Lieutenant Governor of Ladakh. The President also accepted the resignation of Lieutenant Governor of Ladakh, Brigadier Retired Dr B. D. Mishra.

**<><><>SAKLEN/1439**

**GAURAV EP-II**
**14.07.2025**
**REV. EVE AXIOM-4**

**The return journey of Indian astronaut Group Captain Shubhanshu Shukla and three other crew members of the Axiom-4 mission began a short while ago. SpaceX, in its post on X, confirmed that Dragon, the crew capsule, has separated from the International Space Station (ISS).** It said that the spacecraft will now execute a series of departure burns to move away from the space station. It added that Dragon will reenter the Earth's atmosphere and splash down in around 22.5 hours off the coast of California tiomorrow.

After landing, Group Captain Shukla, along with other crew members, will undergo a 7-day rehabilitation programme under the supervision of the Flight Surgeons to adapt back to Earth’s gravity. Group Captain Shukla is on a 14-day mission to the International Space Station. He became the first Indian to visit the International Space Station and the second Indian astronaut after Wing Commander Rakesh Sharma, who went to space in 1984. During the journey, Group Captain Shukla conducted seven India-specific experiments. In his farewell speech aboard ISS, Group Captain Shukla described his space journey as incredible.

<<<>>>

**SANJIO/ NET/ 1715 HRS**

**GAURAV EP I**
**14.07.2025**
**JAISHANKAR-WANG YI MEET**

External Affairs Minister Dr. S. Jaishankar today said that India-China relations are gradually moving in a positive direction. Delivering opening remarks during a meeting with his Chinese counterpart Wang Yi in Beijing, Dr. Jaishankar said that both countries have made good progress in the past nine months toward normalising bilateral relations. He underlined that this progress is the result of resolving friction along the border and the ability to maintain peace and tranquillity there. Dr. Jaishankar emphasised that this forms the fundamental basis for mutual strategic trust and the smooth development of bilateral relations. He added that it is now incumbent upon both sides to address other aspects related to the border, including de-escalation.

Dr. Jaishankar highlighted that, as neighbouring nations and major global economies, there are various facets and dimensions to India-China ties. He underlined that measures toward normalising people-to-people exchanges could foster mutually beneficial cooperation.

He underscored that stable and constructive ties between India and China will not only benefit these two countries but the world as a whole. He suggested that this is best achieved by handling relations based on mutual respect, mutual interest, and mutual sensitivity. He further mentioned that both sides had previously agreed that differences should not become disputes, nor should competition ever evolve into conflict, emphasising that the two countries can now continue to develop their ties along a positive trajectory.

Dr. Jaishankar also mentioned that this year marks the 75th anniversary of the establishment of diplomatic relations between the two countries, and appreciated that the Kailash Manasarovar Yatra has resumed after a gap of five years. He thanked the Chinese side for their cooperation on this matter.

**<><>PALLAVI/1713 HRS**

**GAURAV** **EP-I**
**14.07.2025**

**PM-SAROJA DEVI**

Prime Minister Narendra Modi has expressed grief over demise of eminent actress B. Saroja Devi. In a social media post, Mr Modi said that B. Saroja Devi will be remembered as an exemplary icon of Indian cinema and culture. The Prime Minister noted that her diverse performances left an indelible mark across generations. Mr Modi added that Saroja Devi's works, spanning different languages and covering diverse themes highlighted her versatile nature.

**<><>PALLAVI/1701 HRS**

**GAURAV** **EP-I**
**14.07.2025**

**AIIA-CONFERENCE**

Minister of AYUSH Prataprao Ganpatrao Jadhav today said that the entire world is now understanding and adopting the scientific basis, utility, and vast potential of Ayurveda. The minister made these remarks during the inaugrual event of Shalyacon 2025 organised by the All-India Institute of Ayurveda in New Delhi. He underlined that Ministry of AYUSH is committed to the continuous development of Ayurveda and surgical practices, as well as to gaining global recognition for them.

**BYTE-PRATRAO JADHAV**
**(https://x.com/moayush/status/1944699856297320712)**

Shalyacon 2025 is a three-day National Conference on Shalya Tantra. The event, which began yesterday, is being organized to commemorate the auspicious occasion of Sushruta Jayanti, honouring the legacy of the pioneer of surgery, Acharya Sushruta. The seminar features live surgical demonstrations including general surgeries, anorectal surgeries, and urosurgical cases. This conference aims to facilitate the exchange of ideas, showcase clinical advancements, and explore emerging trends in Ayurvedic surgical practices.

**<><>PALLAVI/1700 HRS**

**MN** **DP-I**
**14-07-2025**

**DAY IMD-WEATHER**

India Meteorological Department,IMD has forecast extremely heavy rainfall over West Bengal, Rajasthan, Jharkhand, and Odisha for the next two days. Speaking exclusively to Akashvani News, IMD Scientist Dr. Naresh Kumar said that two low-pressure systems are likely to form, one over northwest Madhya Pradesh and its neighbouring areas, and the other over the northwest Bay of Bengal and adjoining coastal regions. He said that under this influence, heavy to very heavy rainfall will continue over Rajasthan, Gangetic West Bengal, Chhattisgarh, Odisha, and West Madhya Pradesh. Dr. Kumar also added that very heavy rainfall is likely to continue over northwest India for the next few days. Delhi-NCR is expected to witness light to moderate rainfall today.

**Byte- Dr. Naresh Kumar (In Netia)**

The IMD also forecast hot and humid conditions over Andhra Pradesh, Tamil Nadu, Puducherry, and Karaikal throughout the day.

**<><>PALLAVI/1323 HRS**

**<u>RATION CARDS:</u>**

Chief Minister Revanth Reddy launched distribution of New ration cards at a public function at Tirmulagiri Mandal under Tugaturthy constituency in Suryapet district this evening. Civil Supplies Minister Uttam Kumar Reddy, Council Chairman Gutta Sukhendar Reddy, Speaker Gaddam Prasad and other ministers were present. The Chief Minister participated in development works worth 40 crore rupees and laid foundation stone on the occasion. With this initiative, the State government will issue 3.58 lakh ration cards in the coming days. The Government also began supply of 'sanna biyyam' (fine rice) at all the ration shops in the villages across the State.